సాక్షి
పశ్చిమగోదావరి

గురువారం ; 11 ; ఏప్రిల్ ; 2024



బడి.. కార్పొరేట్ సవ్వడి

పశ్చిమగోదావరి జిల్లాలో నాడు-నేడు పథకంలో రూ.355 కోట్ల వ్యయంతో 550 ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. దీనిపై కథనం. IIలో ▸



వలంటీర్ల రాజీనామాలు

ఉమ్మడి జిల్లాలో వలంటీర్ల రాజీనామాల పర్వం కొనసాగుతోంది. టీడీపీ నేతల తీరుకు నిరసనగా బుధవారం పలు గ్రామాల్లో వలంటీర్లు రాజీనామా చేశారు. IIలో ▸



బాల్య వివాహాల నిలిపివేత

ఏలూరు జిల్లాలో గత రెండు రోజుల్లో 12 బాల్య వివాహాలను మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు అడ్డుకున్నారు. IIలో ▸

న్యూస్‌రీల్

కొలువుల కల తీరి ఏడాది

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): 'మాకు ఉద్యోగాలు వచ్చి అప్పుడే ఏడాది గడిచింది. ఇది నమ్మశక్యం గా లేదు.. మాకు ఉద్యోగాలు వస్తాయనే ఆశ వదులుకున్న తరుణంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మమ్మల్ని గుర్తించి ఉద్యోగాలిచ్చి మా కుటుంబాలను ఆదుకోవడం కలలా అనిపిస్తోంది. ఉద్యోగాలు వచ్చి అప్పుడే ఏడాది పూర్తి చేసుకున్నామంటే ముఖ్యమంత్రి చలవే' అంటూ 1998 డీఎస్సీ అర్హులైన టీచర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఎంటీఎస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తోట ఎడ్వర్డ్ విలేకరులతో మాట్లాడుతూ 1998వ సంవత్సరంలో డీఎస్సీ రాసి అర్హత సాధించిన తమను గత ప్రభుత్వాలు దారుణంగా మోసం చేశాయన్నారు. అప్పటి నుంచి పోరాటం చేస్తున్న తమను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గుర్తించి మినిమమ్ టైమ్ స్కేల్ ప్రాతిపదికన ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చి దిక్కుతోచని స్థితిలో కుటుంబ పోషణ భారంగా మారిన తమ కుటుంబాలను ఆదుకున్నారన్నారు. ఈ నెల 12వ తేదీతో తాము కొలువుల్లో చేరి ఏడాది పూర్తి అవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,534 మందికి, వారిలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 274 మందికి ఉపాధ్యాయ కొలువుల కల నెరవేర్చిన గొప్ప నాయకుడు జగన్ అన్నారు. తమ కష్టాలను గుర్తించి తమకు ఉద్యోగాలిచ్చిన ముఖ్యమంత్రి తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తారని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నామని, వారి ఆశలను జగన్ తీర్చుతారనే నమ్మకంతో ఉన్నారని చెప్పారు.

నేడు ముద్రగడ గూడెం రాక

తాడేపల్లిగూడెం: నియోజకవర్గ కాపు సంఘీయుల ఆత్మీయ సమావేశం పట్టణంలోని మాగంటి ఫంక్షన్ హాలులో గురువారం ఉదయం పది గంటలకు నిర్వహించనున్నారు. కాపు ఉద్యమ నేత, వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం, పార్టీ నాయకులు ఈ మేరకు ఏర్పాట్లు చేశారు.

15 నుంచి వేట నిషేధం

భీమవరం: సముద్రంలో ఈనెల 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు మర పడవల్లో అన్నిరకాల చేపల వేట నిషేధించినట్లు జిల్లా మత్స్యశాఖాధికారి ఆర్‌వీఎస్‌వీ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సముద్ర జలాల్లో 15 నుంచి రెండు నెలల పాటు చేప, రొయ్య, మత్స్యజాతుల సంతానోత్పత్తి కాలం కావడంతో యాంత్రిక చేపల వేటను ప్రభుత్వం నిషేధించిందన్నారు. మత్స్యకారులు, బోట్ల యజమానులు సహకరించాలని కోరారు. నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే బోటు రిజిస్ట్రేషన్ రద్దు చేయడమేగాక బోటు యజమానులపై రాష్ట్ర మత్స్య క్రమబద్ధీకరణ చట్టం ద్వారా చర్యలు తీసుకుంటామని ప్రసాద్ హెచ్చరించారు.

ఆర్బీకేల్లో పశువుల మందులు

ఏలూరు (టూటౌన్): జిల్లాలోని అన్ని ఆర్బీకేల్లో ప్రాథమిక పశు వైద్యానికి సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచినట్లు పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ జి.నెహ్రూబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 537 ఆర్బీకేలు ఉండగా అందులో పశువుల సంఖ్యను బట్టి 317 ఆర్బీకేలను క్లస్టర్‌గా ఏర్పాటు చేశామన్నారు. వీటిలో పశువైద్య సహాయకులను శాశ్వత ప్రాతిపదికన నియమించడం జరిగిందన్నారు. వీటి ద్వారా 2,900 మెట్రిక్ టన్నుల సమీకృత దాణా, 180 మెట్రిక్ టన్నుల విత్తనాలు, 85 చాప్ కట్టర్లు రైతులకు సరఫరా చేశామని ఆయన వివరించారు.

15న జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

ఏలూరు (మెట్రో): ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు ఏలూరులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఈనెల 15వ తేదీన నిర్వహిస్తామని జెడ్పీ సీఈఓ కె.సుబ్బారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 1 నుంచి 7 వరకు స్థాయీ సంఘాల సమావేశాలు జరుగుతాయన్నారు. సమావేశాల్లో జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షిస్తామని పేర్కొన్నారు.

13 నుంచి హెల్త్ వర్సిటీ ఇంటర్ కాలేజ్ మీట్

ఏలూరు రూరల్: ఏలూరు ఆశ్రం మెడికల్ కళాశాలలో ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ 24వ ఇంటర్‌కాలేజ్ మహిళల ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆశ్రం కళాశాల పీడీ వీవీఎస్ఎం శ్రీనివాసరాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాలీబాల్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, బాల్‌బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, త్రోబాల్, చెస్ క్రీడాంశాల్లో వర్సిటీ పరిధిలోని 25 మెడికల్, డెంటల్ కళాశాలలకు చెందిన మొత్తం 600 మంది క్రీడాకారిణులు పాల్గొంటున్నారన్నారు. వర్సిటీ వీసీ డాక్టర్ కె.బాబ్జి, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికరెడ్డి, ఆశ్రం మెడికల్ కళాశాల చైర్మన్ గోకరాజు గంగరాజు, డైరెక్టర్లు జి.రతీదేవి, డాక్టర్ కె.అంజిరెడ్డి, సీఈఓ డాక్టర్ కె.హనుమంతరావు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ హాజరై పోటీలను ప్రారంభిస్తారని వివరించారు.

ఉప్పునీటి ముప్పునకు చెక్

- తీర ప్రాంతాల్లో మూడు రెగ్యులేటర్ల నిర్మాణానికి చర్యలు
- రూ.642.22 కోట్ల విలువైన పనులకు త్వరలో టెండర్లు
- ఈ వేసవిలో పనులు ప్రారంభించేలా ప్రభుత్వం కసరత్తు
- తీరనున్న సాగు, తాగునీటి కాలుష్య సమస్య



మొగల్తూరు మండలం మోళ్లపర్రు సీమౌత్ వద్ద రెగ్యులేటర్ నిర్మించనున్న ప్రాంతం

నరసాపురం: పశ్చిమగోదావరి జిల్లాలోని తీర ప్రాంతం, ఏలూరు జిల్లాలోని కొల్లేరు ప్రాంతంలో నీటి కాలుష్యాన్ని నివారించేందుకు, ఉప్పు నీటి ముప్పు నుంచి రైతులను, ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా రూ.642.22 కోట్ల వ్యయంతో పశ్చిమగోదావరి జిల్లాలో రెండుచోట్ల, ఏలూరు జిల్లాలో ఒకచోట మొత్తం మూడు రెగ్యులేటర్లు, రెండు వంతెనలు నిర్మించనుంది. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. క్యాబినెట్ కూడా గత ఏడాదే ఆమోద ముద్ర వేసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నరసాపురంలో శంకుస్థాపన చేశారు. ఈ పనులకు సంబంధించి ప్రాథమిక సర్వే కూడా పూర్తయ్యింది. మరికొద్ది రోజుల్లో టెండర్లు పిలిచి ఈ వేసవిలో పనులు ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు.

ఉప్పునీటి తిప్పలు తప్పేలా..

పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో విస్తరించిన కొల్లేరు సరస్సులో సుమారు 67 వరకు చిన్న, మధ్య, పెద్ద డ్రెయిన్లు కలుస్తున్నాయి. కొల్లేరు సరస్సు నుంచి ఈ నీరంతా ప్రవహిస్తూ ఆకివీడు మీదుగా పశ్చిమగోదావరి జిల్లాలోని దుంపగడప వద్ద ఉప్పుటేరులో కలుస్తుంది. అక్కడి నుంచి నీరు సుమారు 64 కిలోమీటర్ల మేర ప్రవహించి మొగల్తూరుకు సరిహద్దుగా ఉన్న కృష్ణా జిల్లా చినగొల్లపాలెం వద్ద సముద్రంలో కలుస్తోంది. అలాగే జిల్లాలోని పలు ఉప్పుటేరుల్లోని నీరు కూడా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ మోళ్లపర్రు సీమౌత్ వద్ద సముద్రంలో కలుస్తోంది. సముద్రంలో కలవడం ద్వారా ఈ నీరంతా ఉప్పునీరుగా మారుతుంది. సముద్రం ఆటు, పోట్ల వల్ల మళ్లీ సీమౌత్ ద్వారా తిరిగి డ్రెయిన్లలోకి ఈ నీరు ఎదురు ప్రవహిస్తోంది. దీంతో ఒకప్పుడు చప్పనీరుగా ఉండే కొల్లేరు సరస్సులోని చాలాభాగం ఇప్పుడు ఉప్పునీరుగా మారింది. ఉప్పునీరు డ్రెయిన్లలో కలవడం ద్వారా సాగు, తాగునీటికి ఉపయోగపడం లేదు.

48 గ్రామాల తాగునీటి సమస్యకు పరిష్కారం

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఈ సమస్యను సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన సీఎం జగన్ వాటర్ రీసోర్సెస్ ప్రాజెక్టు కమిటీ నిపుణుల సలహా కోరుతూ ఉత్తర్వులిచ్చారు. కమిటీ నిపుణులు మూడుచోట్ల రెగ్యులేటర్‌ల నిర్మాణం చేపట్టి, నీటిని అదుపు చేస్తే సమస్య పరిష్కారమవుతుందని సూచించడంతో ఆ దిశగా చర్యలు చేపట్టారు. ఈ రెగ్యులేటర్ల నిర్మాణం ద్వారా సుమారు 2వేల ఎకరాల ఆయకట్టు రైతులకు ఉప్పునీటి ఇబ్బందులు తొలగనున్నాయి. అలాగే 48 గ్రామాలకు తాగునీటి కాలుష్య సమస్య తీరనుంది.

రెగ్యులేటర్లు నిర్మించే ప్రాంతాలు ఇవే..

- రూ.111 కోట్లతో పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలం దుంపగడపలో..
- రూ.364.87 కోట్లతో మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ పంచాయతీ మోళ్లపర్రు (సముద్రం-ఉప్పుటేరు కలిసే సీమౌత్) వద్ద రెగ్యులేటర్ కమ్ వంతెన
- రూ.166.35 కోట్లతో ఏలూరు జిల్లా పడతడిక వద్ద రెగ్యులేటర్ కమ్ వంతెన నిర్మాణం

దీర్ఘకాల సమస్యకు మోక్షం



రెగ్యులేటర్ల నిర్మాణంతో దీర్ఘకాల సమస్యకు పరిష్కారం లభించనుంది. వేలాది ఎకరాల రైతులకు సాగునీటి సమస్యలతో పాటు 48 గ్రామాల ప్రజలకు ఉప్పునీటి సమస్య తీరుతుంది. ఆక్వా రైతులకు కూడా మేలు జరుగుతుంది. గత టీడీపీ ప్రభుత్వం ఇలాంటి దీర్ఘకాల ప్రయోజనాలు ఉన్న ప్రాజెక్టులపై దృష్టి పెట్టలేదు. త్వరలో పనులు మొదలుపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం.

– ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ చీఫ్ విప్

గూడెం అభివృద్ధే లక్ష్యం

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



11వ వార్డులో మాట్లాడుతున్న మంత్రి కొట్టు

తాడేపల్లిగూడెం అర్బన్: తాడేపల్లిగూడెం అభివృద్ధి ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకే సాధ్యమని పలువురు వక్తలు అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో బుధవారం ఆత్మీయ సమావేశాన్ని యడ్ల సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ కొట్టు సత్యనారాయణ తొలిసారి 2004లో ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలోనే సుమారు రూ.600 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచి ఉప ముఖ్యమంత్రిగా, దేవదాయ శాఖ మంత్రిగా మరింత అభివృద్ధి చేశారన్నారు. గతంలో కొట్టు ద్వారానే ప్రభుత్వ ఆసుపత్రి రహదారిని నిర్మించారన్నారు. మళ్లీ ఇప్పుడు కొట్టు హయాంలోనే సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించి 20 ఏళ్ళ సమస్యను పరిష్కరించారన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కొట్టు సత్యనారాయణను గెలిపించుకోవాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ రూ.వెయ్యి కోట్లతో గూడెం నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు ఇన్‌చార్జి నేదూరి గంగాధర్, కర్రి రామకృష్ణ, గుణ్ణం మోహన్, అడ్డగర్ల వెంకటేశ్వరరావు, చెన్నా జనార్దన్, పులపా పెద్దిరాజు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వర్తించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

భీమవరం: ఎన్నికల విధులను సమన్వయంతో పని చేసి విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. బుధవారం భీమవరంలోని ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో భీమవరం నియోజకవర్గ ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులలో భాగంగా ఎన్నికల ప్రక్రియపై హ్యాండ్ బుక్, మాన్యువల్, ఈవీఎంలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. మాక్‌పోల్ నిర్వహణ వంటి అంశాలను వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అవసరమైన అన్ని విషయాలను క్షుణంగా ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. శిక్షణ తరగతుల్లో భీమవరం ఆర్డీవో, నియోజకవర్గం ఆర్వో కె.శ్రీనివాసులు రాజు, మునిసిపల్ కమిషనర్ ఎం.శ్యామల , ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా శెట్టిబలిజలు



తూర్పుపాలెంలో ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న పితానివారిపాలెం, పందివారిపాలెం శెట్టిబలిజలు



తూర్పుపాలెంలో ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజుకు మద్దతుగా వైఎస్సార్ సీపీలో చేరిన వెలగలేరు తోలు బొమ్మలాట కళాకారులు

పెనుగొండ: బీసీ లంటే ఓటు బ్యాంక్ కాదు, బ్యాక్ బోన్ అంటూ వారి సంక్షేమానికి అండగా ఉండడమే కాకుండా, రాజకీయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పించడంతో బీసీలంతా వైఎస్సార్ సీపీకే మద్దతు పలుకుతున్నారని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలం పితానివారిపాలెం, పందివారిపాలెం నుంచి వందలాది మంది శెట్టిబలిజలు బుధవారం తూర్పుపాలెంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి శ్రీరంగనాథరాజు సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. పితానివారిపాలెం, పందివారిపాలెం నుంచి సంఘ పెద్దలతో సహా శెట్టిబలిజ సంఘాల నాయకులు అందరూ మూకుమ్మడిగా వైఎస్సార్ సీపీలో చేరడంతో టీడీపీకి షాక్ తగిలింది. పార్టీలో చేరిన వారిలో పితాని వెర్రియ్య, గూడూరు ఏడుకొండలు, పితాని ఏడుకొండలు, పితాని సత్యనారాయణ, వేండ్ర ఈశ్వరుడు, గుత్తుల శ్రీను, గుత్తుల యాదవరావు, గుత్తుల గోవిందు, పితాని సుబ్రహ్మణ్యం, పితాని గాంధీ, వేండ్ర అంజి, పితాని బి.కుమార్, పితాని నాగేశ్వరరావు, గుత్తుల మల్లేశ్వరరావు, గుత్తుల మణికంఠ, బొక్కా శ్రీనివాసరావు, కేతా సత్యనారాయణ, వేండ్ర రాజు, గుబ్బల హనుమంతు, గూడూరి సతీష్, కడలి రామకృష్ణ, నూతుకుర్తు స్వామి, గుత్తుల గణేష్, కేతా శ్రీనివాస, తంగేళ్ల వెంకటరత్నం, బొక్కా ఏడుకొండలు చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా అరుణ, పార్టీ నాయకులు పితాని బ్రదర్స్, కేశరపల్లి రమేష్ పాల్గొన్నారు.

సిద్ధాంతం నుంచి.. సిద్ధాంతం చింతపాలెంకు చెందిన శెట్టిబలిజ సంఘ నాయకులు బుధవారం తూర్పుపాలెంలో ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కౌరు నరసింహమూర్తి, వీరవల్లి నాగరాజులతో పాటు రాజమహేంద్రవరపు అప్పారావు ఉన్నారు. ఎంపీటీసీ చిన్నం ఏడుకొండలు, పెచ్చెట్టి జేమ్స్, శీలం ఏడుకొండలు పాల్గొన్నారు.

వెలగలేరు నుంచి.. పెనుమంట్ర మండలం వెలగలేరు గ్రామం నుంచి తోలు బొమ్మలాట కళాకారులు ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజును కలిసి వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వి.త్రిమూర్తులు, వి.సుబ్బలక్ష్మి, వి.నాగరత్న, టి.ఏసు, టి.చినదుర్గ, టి.దుర్గ, టి.బాలాజీ, టి.ఏసమ్మ, వి.త్రిపాదమ్మ, వి.ప్రకాష్, వి.భవానీ, టి.సురేష్, టి.భవాని, వి.గోగులమ్మ, వి.రాజేష్, వి.సుప్రియ, వి.గాలరాజు, వి.లక్ష్మీ, టి.దుర్గ, టి.సాయి, టి.దుర్గ, టి.ఏసురాజు, టి.శ్రీరాము, టి.శ్రీఅమ్మ, టి.జయరాజు, వి.భాలం నర్సింహమూర్తి ఉన్నారు. విద్యావసతుల కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవ రెడ్డి, కర్రి సురేష్‌రెడ్డి, చెట్టూరి ఆదిమూర్తి, సత్తి శ్రీనాగుప్రసాద్ రెడ్డి, మండ సత్యనారాయణరెడి పాల్గొన్నారు.

చంద్రబాబువి బూటకపు హామీలు

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



కె సముద్రపుగట్టు సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

అత్తిలి: అధికారంలోకి వస్తే పెన్షన్‌తో పాటు వలంటీర్ల జీతాలను పెంచుతామని చంద్రబాబు చెబుతున్న మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కె.సముద్రపుగట్టు గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో మంత్రి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం అప్పులపాలైందని విమర్శించిన టీడీపీ అధినేత నేడు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని, వాటి అమలుకు డబ్బు ఎక్కడ నుంచి తీసుకువస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపవద్దకే అందిస్తున్న వలంటీర్ల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన ప్రతిపక్ష పార్టీలు నేడు వలంటీర్లకు రూ.10 వేలు గౌరవ వేతనం ఇస్తామంటూ చేస్తున్న ప్రకటనలను వలంటీర్లు ఎలా నమ్ముతారన్నారు. బీసీలకు ఎంపీ టికెట్లు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే చెల్లిందన్నారు. అర్హులందరికీ సంక్షేమం అందించిన జగనన్న ప్రభుత్వం తరపున ప్రజలను ఓటడిగే హక్కు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు మాత్రమే ఉందన్నారు. ప్రజలందరికీ సంక్షేమం, అభివృద్ధిపై అవగాహన కల్పించి ఫ్యాన్ గుర్తుపై ఓటేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ 58 నెలల కాలంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమాన్ని, పింఛన్లను అందజేసి పేదల పక్షపాతిగా పేరుపొందారన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి అసెంబ్లీకి తనను, లోక్‌సభకు గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఇన్‌చార్జి ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు, సర్పంచ్ బండి వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు అద్దంకి శ్రీను, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబీబుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలగల అమ్మిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కముజు శ్రీను, నాయకులు రంభ సూరిబాబు, బండి సత్యనారాయణ, కముజు రాంబాబు, వూడిమూడి ప్రసాద్, పోలినాటి చంద్రరావు, కంకటాల సతీష్, సబ్బితి రాజేష్, బుంగా పద్మారావు, యాళ్ల స్వామి పాల్గొన్నారు.

గొల్లలకోడేరులో వైఎస్సార్ సీపీ భారీ ర్యాలీ



ర్యాలీలో అభివాదం చేస్తున్న పీవీఎల్, ఉమాబాల

పాలకోడేరు: వైఎస్సార్ సీపీ ఉండి నియోజకవర్గ అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు, నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గొల్లలకోడేరు నుంచి పార్టీ శ్రేణులతో కలిసి పలు గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. గరగపర్రు, యండగండి, మైప, కోరుకొల్లు, మోగల్లు పాలకోడేరు, వేండ్ర, కొండేపూడి, శృంగవృక్షం, పెన్నాడ, గొరగనమూడి, విస్సాకోడేరు మీదుగా కుముదవల్లి వరకూ ర్యాలీ కొనసాగింది. గ్రామాల పొడవునా పీవీఎల్‌కు ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఇప్పటికే రాష్ట్రంలో అన్ని స్థానాలకు అభ్యర్థులకు ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతుండగా, టీడీపీ మాత్రం నియోజకవర్గంలో అయోమయంలో పడిందని ఎద్దేవా చేశారు. ఉదయం ఒకరు, మధ్యాహ్నం ఒకరు, సాయంత్రం మరో అభ్యర్థిని తెరపైకి తీసుకువచ్చి కార్యకర్తలను గందరగోళానికి గురిచేస్తున్నారని విమర్శించారు. దీంతో ప్రజలు, కార్యకర్తలు విసిగిపోయి వైఎస్సార్ సీపీలోకి వెల్లువలా చేరుతున్నారన్నారు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు గోకరాజు రామరాజు, పెన్మెత్స గోపాలకృష్ణంరాజు, ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ చేకూరి నరేంద్రరాజు, జెడ్పీటీసీ పెద్దిశెట్టి లక్ష్మీ తులసి సుబ్రహ్మణ్యం, కటిక శ్రీదేవి, భూపతిరాజు వంశీకృష్ణంరాజు, పెన్మెత్స శ్రీనివాసరాజు, సాగిరాజు హరివర్మ, ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పశ్చిమలో ఎన్నికల ఏర్పాట్లు సంతృప్తికరం

ఎన్నికల స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్‌మోహన్ మిశ్రా



అధికారులతో సమీక్షిస్తున్న ఎన్నికల స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్‌మోహన్ మిశ్రా

భీమవరం (ప్రకాశం చౌక్): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ఏర్పాట్లపై స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా సంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం ఆయన కలెక్టరేట్‌ను సందర్శించి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. మీడియాలో ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ప్రచురితమైన ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం, వాటి పరిష్కార తీరుపై ఆరా తీశారు. సోషల్ మీడియాలో వచ్చే అంశాలపై ఏ విధంగా వాటిని పరిష్కరిస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్ మాధ్యమాలలో వచ్చే రాజకీయపరమైన ప్రకటనలు, సంబంధిత అంశాలను పరిశీలించి వాటిని సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పంపడం ద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టరు వివరించారు. అనంతరం సి-విజిల్ పర్యవేక్షక విభాగాన్ని మిశ్రా పరిశీలించారు. ఎన్నికల కమిషన్‌కు నివేదికలు పంపే విభాగాన్ని సందర్శించారు. క్షేత్రస్థాయిలో నిఘా బృందాల కదలికలను పరిశీలించే కంట్రోల్ రూమ్ పనితీరును పరిశీలించారు. ఎన్నికల సన్నద్ధత ఏర్పాటపై కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ అజిత వేజెండ్లలు మిశ్రాకు వివరించారు. జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య, డీఆర్వో జె.ఉదయభాస్కరరావు, ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రానికి మేలు

చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు



చామకూరిపాలెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే మన రాష్ట్రానికి మేలు జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం నరసాపురం మండలంలోని చామకూరిపాలెం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. గడపగడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచార కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఐదేళ్ల పాలనలో ఓ వైపు సంక్షేమాన్ని, మరోపక్క అభివృద్ధిని అందించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని, పార్టీలకతీతంగా, పారదర్శకంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్నారు. విద్య, వైద్యం, సంక్షేమ పాలన, అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో ఎన్నడూ ఎవ్వరూ చేయని విధంగా అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారునికి అందించామన్నారు. అలాగే గ్రామంలో కనిపిస్తున్న స్కూల్ భవనాలను, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను చూసి తమ ప్రభుత్వానికి ఓటెయ్యాలని ప్రసాదరాజు కోరారు. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, జెడ్పీటీసీ సభ్యులు బొక్కా రాధాకృష్ణ, సర్పంచ్ బొక్కా రామస్వామి, ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, కడలి రాంబాబు, దొంగ మురళీకృష్ణ, గుంపుల మూర్తిరాజు, చామకూరి రాంబాబు, బెల్లపుకొండ ఏసు, బెల్లపుకొండ చందు, మల్లుల మల్లేశ్వరరావు, గుబ్బల రామకృష్ణ, బొక్కా త్రివేణి పాల్గొన్నారు.

క్లుప్తంగా

ముఖధారమ్మ సన్నిధిలో...



ముఖధారమ్మను దర్శించుకున్న సినీ నటుడు తనికెళ్ల భరణి

పాలకొల్లు సెంట్రల్ : స్థానిక అచ్చుగట్లపాలెంలో కొలువై ఉన్న శ్రీ ముఖధారమ్మవారిని బుధవారం సినీ రచయిత, నటుడు తనికెళ్ల భరణి దర్శించుకున్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనం చేశారు. రావులపాలెంలో కళాపరిషత్ పోటీలకు వచ్చానని ఇక్కడ అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియపరచడంతో ముఖధారమ్మను దర్శించుకోవడానికి వచ్చినట్లు తనికెళ్ల భరణి చెప్పారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కుంపట్ల చిన్నరాజా, సభ్యులు ఉన్నారు.

రోప్ స్కిప్పింగ్‌లో ప్రతిభ



రోప్ స్కిప్పింగ్‌లో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

భీమవరం: ఆల్‌ఇండియా అంతర్ యూనివర్సిటీల రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్‌లో భీమవరం డీఎన్నార్ కళాశాల విద్యార్థులు మూడు బంగారు, రెండు రజిత పతకాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ బీఎస్ శాంతకుమారి చెప్పారు. బుధవారం పతకాలు సాధించిన విద్యార్థులకు కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు), ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు అభినందనలు తెలిపారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్, నన్నయ్య వర్సిటీ రోప్ స్కిప్పింగ్ టీం కోచ్ బీవీ నర్సింహరాజు మాట్లాడుతూ ఈ పోటీల్లో దేశం నలుమూలల నుంచి 37 యూనివర్సిటీల విద్యార్థులు పాల్గొనగా నన్నయ్య వర్సిటీకి మూడు బంగారు, రెండు రజిత పతకాలు పురుషులకు, ఒక రజిత పతకం మహిళలు సాధించగా పురుషుల విభాగంలో టీం ఛాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారని వివరించారు. కళాశాల ఏఓ పి.రామకృష్ణంరాజు, ఎస్‌సీహెచ్‌బీఆర్‌ఎమ్ స్కూల్ పీఈటీ జీపీసీ శేఖర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

మన బడి.. కార్పొరేట్ సవ్వడి

- నాడు–నేడు పథకంలో మారిన ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు
- రూ.355 కోట్లతో 550 పాఠశాలల అభివృద్ధి

భీమవరం: ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరైన కుర్చీలు, బెంచీలు ఉండేవి కావు. మంచినీరు, మరుగుదొడ్లు వంటి వసతులు కూడా కనపబడేవికావు. పెచ్చులూడిన శ్లాబ్‌లు, గోతులుపడిన ఫ్లోరింగ్‌లు, ఇరుకుగదులతో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు సైతం ఇబ్బందులు పడేవారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాకతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయి. పిల్లలకు మనమిచ్చే ఆస్తి చదువేనంటూ సీఎం జగన్ విద్యారంగంపై ప్రత్యేక దృష్టిపెట్టారు. నాడు – నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దారు. జిల్లాలోని 550 స్కూళ్లలో దాదాపు రూ.355 కోట్లు ఖర్చుచేసి 648 పనులు చేపట్టారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, డెస్కులతోకూడిన బెంచీలు, మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించడంతోపాటు విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, బ్యాగ్స్, షూస్ వంటివి పంపిణీ చేశారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించేందుకు తల్లిదండ్రులు సైతం ఆసక్తి చూపుతున్నారు.



కళకళలాడుతున్న ఆచంట మండలం ఆచంట వేమవరంలోని స్కూల్



సుందరంగా యండగండి ప్రాథమిక పాఠశాల



మహదేవపట్నం ప్రాథమిక పాఠశాల



కాళ్ల మండలం సీసలి గ్రామంలో అభివృద్ధి చేసిన స్కూల్

648 పనులకు రూ.355 కోట్లు ఖర్చు

జిల్లా వ్యాప్తంగా 550 స్కూళ్లలో 648 పనులు చేపట్టడానికి ప్రభుత్వం సుమారు రూ.355 కోట్లు ఖర్చు చేసింది. దీనిలో భీమవరం నియోజకవర్గానికి సుమారు రూ.54.28 కోట్లు, ఆచంటకు రూ.56.68 కోట్లు, నరసాపురం నియోజకవర్గానికి రూ.51.70 కోట్లు, పాలకొల్లుకు రూ.36.63 కోట్లు, తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి రూ.57.53 కోట్లు, తణుకుకు రూ. 44.18 కోట్లు, ఉండి నియోజకవర్గానికి రూ.54.40 కోట్లు ఖర్చుతో పనులు చేపట్టారు. అంతేగాకుండా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన వంటి అనేక పథకాలు అమలుచేయడంతో పేదలు సైతం సంతోషంగా ఉన్నత విద్యనభ్యసిస్తున్నారు.

ఐఆర్‌సీటీసీ ఆధ్వర్యంలో 27న పుణ్యక్షేత్ర యాత్ర

ఏలూరు (టూటౌన్): భారతీయ రైల్వే అనుబంధ సంస్థ ఐఆర్‌సీటీసీ పుణ్యక్షేత్ర యాత్ర పేరుతో భారత్ గౌరవ్ టూరిస్టు రైలును నడుపుతున్నట్లు ఐఆర్‌సీటీసీ విజయవాడ ఏరియా మేనేజర్ ఎం.రాజా ఒక ప్రకటనలో తెలియజేశారు. పుణ్యక్షేత్ర యాత్రలో భాగంగా పూరి, కోణార్క్, గయ, వారణాసి, అయోధ్య, ప్రయాగరాజ్ పుణ్యక్షేత్రాలను సందర్శించే అవకాశం ఉందన్నారు. ఈ యాత్ర రైలు ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట మీదుగా వెళుతుందన్నారు. తిరిగి యాత్ర ముగించుకుని వచ్చే నెల 6వ తేదీ ఉదయం 10 గంటలకు ఈ రైలు సికింద్రాబాద్ చేరుకుంటుందన్నారు. ఇందుకు స్లీపర్ క్లాస్ టిక్కెట్ ధర రూ.16,525, థర్డ్ ఏసీ టిక్కెట్ ధర రూ.25,980, సెకండ్ ఏసీ టిక్కెట్ ధర రూ.33,955గా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎల్టీసీ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చునని చెప్పారు. పూర్తి వివరాలు, టిక్కెట్ల కొరకు తమ వెబ్‌సైట్‌ను గాని, ఐఆర్‌సీటీసీ విజయవాడ కార్యాలయం నందు గాని సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు ఐఆర్‌సీటీసీకి చెందిన ప్రవీణ్ 92814 95848, రాజేష్ 89773 14121 నంబర్లలో సంప్రదించాలని ఏరియా మేనేజర్ ఎం.రాజా తెలియజేశారు.

టోఫెల్ పరీక్ష.. విదార్థులకు ఓ మైలురాయి

సమగ్ర శిక్ష జిల్లా ఏపీసీ శ్యాంసుందర్

ఉండి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టోఫెల్ పరీక్ష ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఓ మైలురాయి వంటిదని సమగ్రశిక్ష జిల్లా అడిషినల్ ప్రాజెక్టు మేనేజర్ పీ శ్యాంసుందర్ తెలిపారు. బుధవారం మండలంలోని ఎన్నార్పీ అగ్రహారం, మహదేవపట్నం గ్రామాల్లో టోఫెల్ పరీక్ష నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, నాడు – నేడు రెండో విడత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ టోఫెల్ పరీక్షతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల జీవితాల్లో అద్భుతాలు జరగబోతున్నాయన్నారు. టోఫెల్ అంతర్జాతీయంగా పేరు గాంచిందని.. ఈ సంస్థ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంగ్లీషు భాష పట్టు సాధించేందుకు ఉపకరిస్తుందని అన్నారు. గతంలో అమెరికా వంటి దేశాలకు వెళ్లే ఆయా దేశాల పీజీ విద్యార్థులకు టోఫెల్ పరీక్ష నిర్వహించే వారని అన్నారు. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు, 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు రెండు విభాగాలుగా టోఫెల్ పరీక్ష నిర్వహిస్తున్నామని అన్నారు. దీనిలో విజయం సాధించే విద్యార్థులంతా అంతర్జాతీయ స్థాయిలో ఇంగ్లీషు భాషపై పట్టు సాధిస్తారన్నారు. టోఫెల్ పరీక్ష రాసేందుకు విద్యార్థులంతా ముందుకు రావాలన్నారు. నాడు – నేడులో భాగంగా జిల్లా వ్యాప్తంగా రెండో దశలో 730 పాఠశాలల్లో రూ.275 కోట్లతో అన్ని మౌలిక సదుపాయాల కల్పనతో పాటుగా సాంకేతికంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరానికి అన్ని ప్రభుత్వ పాఠశాలలు అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని శ్యాంసుందర్ తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో అసిస్టెంట్ మోనిటరింగ్ అధికారి రామకోటేశ్వరరావు, ఏఎంవో సుబ్రహ్మణ్యం, హెచ్ఎం సీహెచ్ వెంకటరత్నం, కే రామాంజనేయులు, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎన్నార్పీ అగ్రహారం ఎస్సీ కాలనీ మండల పరిషత్ పాఠశాలలో టోఫెల్ పరీక్ష తీరును పరిశీలిస్తున్న సమగ్ర శిక్ష జిల్లా ఏపీసీ శ్యాంసుందర్

రూ.1.30 లక్షల స్వాధీనం

చింతలపూడి : చింతలపూడి మండలం అల్లిపల్లి చెక్ పోస్ట్ వద్ద బుధవారం అధికారుల తనిఖీల్లో రూ.1.30 లక్షలను ఎస్ఎస్‌టీ టీమ్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ సొమ్ముకు సరైన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో జిల్లా ట్రెజరీలో నగదు డిపాజిట్ చేసినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పీవీవీ గోపాలకృష్ణ తెలిపారు.

కె.కోటలో రూ.77,900 స్వాధీనం

కామవరపుకోట : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కామవరపుకోట ఎన్నికల చెక్‌పోస్ట్ వద్ద నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో రూ.77,900 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెక్‌పోస్ట్ ఎన్నికల అధికారి కె.శేషగిరిరావు తెలిపారు. విజయవాడ నుంచి జంగారెడ్డిగూడెం వైపు వెళ్తున్న కారు తనిఖీ చేయగా, ఆ కారులో ప్రయాణిస్తున్న ఒక మహిళ వద్ద నుంచి ఆ నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఏలూరు ట్రెజరీ కార్యాలయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ నగదు జమ చేస్తారని, తగిన ఆధారాలు చూపిస్తే నగదును సంబంధిత వారికి ఇవ్వటం జరుగుతుందని శేషగిరిరావు పేర్కొన్నారు.



అల్లిపల్లి చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించి నగదును స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

భార్యాభర్తల అదృశ్యంపై కేసు నమోదు

యలమంచిలి: భార్య, భర్తల అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కాకి శివ నారాయణ తెలిపారు. చించినాడ వంతెన వద్ద ఉన్న పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా బైక్ మీద వచ్చిన వ్యక్తి వంతెన రెయిలింగ్ మీద బ్యాగు, చెప్పులు ఉన్నాయని చెప్పడంతో పోలీసులు అక్కడకు వెళ్లి వాటిని పరిశీలించారు. ఇంతలో భీమవరం నుంచి ఒక వ్యక్తి తన సోదరుడు, అతని భార్య, కూతురు కనిపించడంలేదని ఎస్సై శివ నారాయణకు ఫోన్ చేయడంతో అతనికి బ్యాగు విషయం వివరించారు. అతను వచ్చి బ్యాగు, చెప్పులు తన సోదరుడివేనని గుర్తుపట్టారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు అదృశ్యమైనట్లు కేసు నమోదు చేశామని ఎస్సై శివ నారాయణ తెలిపారు.

గేట్‌లో జాతీయ ర్యాంకు

భీమవరం: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి బి నిహార్ రత్నకొండ జాతీయ స్థాయిలో నిర్వహించిన గేట్‌లో ఈసీఈ విభాగంలో 20వ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో అతడిని సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ నిహార్ రత్నకొండ 2021లో ఈసీఈ ఉత్తీర్ణత సాధించి పోస్ట్ గ్రాడ్యుయేట్ మంచి విద్యాసంస్థలో చేరాలనే లక్ష్యంతో కృషిచేసి ఈ ర్యాంక్ సాధించాడన్నారు. దీనితో జాతీయ స్థాయిలోనే ప్రతిష్టాకరమైన ఐఐటీ, ఐఐఎస్‌సీ వంటి విద్యాసంస్థల్లో చేరేందుకు అవకాశం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ హెడ్ ఎస్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి నిహార్ రత్నకొండను సత్కరిస్తున్న దృశ్యం

50 మద్యం సీసాలు స్వాధీనం

కైకలూరు: అక్రమ మద్యం కలిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(సెబ్) కైకలూరు సీఐ డి.సుధా చెప్పారు. తనిఖీల్లో భాగంగా కైకలూరులో దాసరి లాజరు అనే వ్యక్తి నుంచి 50 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమ మద్యం కలిగి ఉన్నట్లు గుర్తిస్తే సెబ్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వో కే.హేమంద్ర, సెబ్ ఎస్ఐ రాజేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో కైకలూరు సెబ్ సీఐ సుధా, సిబ్బంది

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలే లక్ష్యం

జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి

కైకలూరు : సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణలో పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి చెప్పారు. మండవల్లి మండలం మణుగులూరులో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని, ఎన్నికల సామగ్రిని పంపిణీ చేసే కైకలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు గోడౌన్‌ను బుధవారం పరిశీలించారు. అనంతరం కైకలూరు సర్కిల్ కార్యాలయంలో ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాసులు, సీఐలు బి.కృష్ణకుమార్, ఆకుల రఘు, నియోజకవర్గంలోని వివిధ స్టేషన్ల ఎస్సైలు టి.రామకృష్ణ, రాజు, వెంకట్‌కుమార్, ప్రియకుమార్, శ్రీరామచంద్రమూర్తిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో పోలీసు సిబ్బంది ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘాను పటిష్టపర్చాలన్నారు. పూర్వపు ఎన్నికల పోలింగ్ సమయంలో ఘర్షణలు జరిగిన పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితిని సమీక్షించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.భాస్కరరావు, ఎలక్షన్ డీఈ కిరణ్, ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ యార్డు సిబ్బంది పాల్గొన్నారు.



మణుగునూరులో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి

శిలాఫలకం ధ్వంసం హేయం

పెదవేగి : ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న బలివే బ్రిడ్జి శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం టీడీపీ నేతల హేయమైన చర్యకు నిదర్శనమని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిచే శంకుస్థాపన జరిగి, రూ.18 కోట్ల నిధులతో వేగంగా బలివే బ్రిడ్జి పనులు జరుగుతున్న వేళ, అక్కడి శిలాఫలకాన్ని బుధవారం టీడీపీ వర్గీయులు ధ్వంసం చేయించడం క్షమించరాని నేరమని ఎమ్మెల్యే అన్నారు. పెదవేగి మండలం విజయరాయి శివారు కృష్ణా, ఏలూరు జిల్లాల మధ్య ప్రజల రాకపోకలకు సంబంధించిన దశాబ్దాల సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బలివే బ్రిడ్జి ద్వారా శాశ్వత పరిష్కారం అందిస్తున్నామని, మేము చేసిన మంచి పనులకు ప్రజల నుంచి వస్తున్న మంచి స్పందనను చూసి చింతమనేని ఓర్వలేక, ఇలాంటి నీచమైన పనులు చేయిస్తున్నాడని అబ్బయ్యచౌదరి దుయ్యబట్టారు. రాజకీయాల్లో విధ్వంసాలకు చోటు లేదని, ఇలాంటివి చేస్తే ప్రజలు హర్షించరన్నారు. రాజకీయాలను హుందాగా చేయాలి చింతమనేని అంటూ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి వార్నింగ్ ఇచారు. ఆయన వెంట స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.



టీడీపీ వర్గీయులు ధ్వంసం చేసిన శిలాఫలకాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

భారతీయ జనతా పార్టీని గద్దె దించడమే లక్ష్యం



సీపీఐ రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలుపుతున్న వివిధ సంఘాల నాయకులు

భీమవరం: బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా వామపక్ష, లౌకిక శక్తులు వచ్చే ఎన్నికల్లో శక్తివంచన లేకుండా కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి భీమారావు పిలుపునిచ్చారు. బుధవారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ – ప్రజల బాధ్యత అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పాలకులు గత పదేళ్లుగా రాజ్యాంగాన్ని విధ్వంసం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తున్నారని, వారి అరాచకాన్ని అడ్డుకోకపోతే మన రాజ్యాంగం సమూలంగా తుడిచిపెట్టుకుపోతుందని కోనాల ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జేఎన్‌వీ గోపాలన్ మాట్లాడుతూ మన రాజ్యాంగంపై దాడులు పెరిగిపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. డా.బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంకా కృష్ణమూర్తి, కలిశెట్టి వెంకట్రావు, చెల్లబోయిన రంగారావు, ఎం సీతారాంప్రసాద్, వైవీ ఆనంద్, తమలంపూడి వంశీ, దండు శ్రీనివాసరాజు, సంధి వసంతరావు, సిద్దిఖీ, ఖాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో 12 బాల్య వివాహాలు నిలుపుదల

ఏలూరు (టూటౌన్) : గత రెండు రోజుల్లోనే జిల్లా వ్యాప్తంగా 12 బాల్య వివాహాలను నిలుపుదల చేసినట్లు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, మహిళా సాధికారత అధికారి కేపీవీఎల్ పద్మావతి, డీపీపీఓ డాక్టర్ సీహెచ్ సూర్యచక్రవేణి తెలిపారు. స్థానిక డీసీపీఓ కార్యాలయంలో బుధవారం బాలికల తల్లిదండ్రులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు తల్లిదండ్రుల్లో చైతన్యం రావాలన్నారు. ఆడపిల్లలంటే భయపడకుండా వారిని బాగా చదివించి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సహించాలన్నారు. బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, బాలికలు కూడా మానసిక పరిణతి పూర్తిగా వచ్చేవరకు ప్రేమ పేరుతో ముందుకు వెళ్లవద్దన్నారు. వ్యామోహం, ఆకర్షణలో పడరాదన్నారు. బాల్య వివాహాలు చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే 1098కు లేదా సెల్ నెంబర్ 94910 63810కి సమాచారం అందించాలని కోరారు.



బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ పీడీ పద్మావతి, డీసీపీఓ సూర్యచక్రవేణి

వేధింపులు భరించలేక రాజీనామాలు

ఆకివీడు : స్థానిక సచివాలయం–2 పరిధిలో 9 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాల్ని బుధవారం ఎంపీడీఓ రామకృష్ణకు అందజేశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ చేస్తున్న ఆరోపణలతో మనస్తాపానికి చెందిన తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

భీమడోలు మండలంలో 23 మంది..

భీమడోలు : పోలసానిపల్లిలో 11 మంది, భీమడోలులో 12 మంది వలంటీర్లు బుధవారం మూకుమ్మడి రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను గ్రామ పంచాయతీ కార్యనిర్వాహక కార్యదర్శులు జయరామకృష్ణ, ఎస్.ఠాగూర్‌లకు అందజేశారు. ప్రజలు మెచ్చిన వలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు కూటమి విషం కక్కుతూ దుష్ప్రచారం చేయడం చాలా బాధకరమన్నారు.



ఆకివీడులో రాజీనామా చేసిన వలంటీర్లు

మండవల్లిలో 12 మంది..

మండవల్లి : మండవల్లిలో 12 మంది వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. కరోనా సమయంలో ఎంతో నిస్వార్థంగా సేవలందించిన తమపై ఎలక్షన్ కోడ్ వచ్చిన తర్వాత ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్న తీరుకి మనస్తాపానికి గురై వలంటరీ సేవలకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీరామపురంలో 10 మంది..

దెందులూరు: శ్రీరామవరం గ్రామానికి చెందిన పది మంది వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. ఈమేరకు ఎంపీడీవోకు రాజీనామా పత్రాలను అందజేశారు. గ్రామాల్లో ఇరుగు పొరుగువారితో మాట్లాడిన టీడీపీ నేతలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు.

పి.కన్నాపురంలో 17 మంది..

ద్వారకాతిరుమల : టీడీపీ కక్షగట్టి ప్రజా సేవకు దూరం చేయడాన్ని నిరసిస్తూ మండలంలోని పి.కన్నాపురం సచివాలయ వలంటీర్లు 17 మంది బుధవారం రాజీనామా చేశారు. ఈ మేరకు వలంటీర్లు పంచాయతీ కార్యదర్శి సప్తగిరికి తమ రాజీనామా పత్రాలను అందజేశారు.

క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ఆకుతీగపాడులో రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ మురళీకృష్ణ

పెంటపాడు: రాష్ట్రప్రభుత్వం అత్యంత పారదర్శకంగా ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గూడెం ఏడీఏ పి. మురళీకృష్ణ, మండల వ్యవసాయాధికారి కె. పార్థసారధిలు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పలు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామన్ రకం 100 కిలోల బస్తాకు రూ. 2183, ఎ గ్రేడ్ రకానికి రూ. 2203 అందజేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులు ప్రభుత్వం భరిస్తుందన్నారు. రైతులకు సరైన ధర అందించాలన్న మంచి ఉద్దేశ్యంతో కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వాహనాన్ని ఏర్పాటు చేసుకొన్న, సంచులు సమకూర్చుకున్న రైతులకు సొమ్ములు చెల్లిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



జగ్గన్నపేట గ్రామంలో ఓటరు అవగాహన కార్యక్రమం దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని స్వీప్ జిల్లా నోడల్ అధికారి జీసీహెచ్.ప్రభాకర్ కోరారు. బుధవారం మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం పని ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలకు ఓటరు అవగాహన కార్యక్రమం బుర్రకథ ద్వారా వివరించారు. ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటుకి నోటు అనే ప్రలోభాలకు లొంగకుండా ఓటు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.సుబ్రహ్మణ్య శర్మ, జగ్గన్నపేట కార్యదర్శి బాలకృష్ణ, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు సుమలత, థామస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాణి, ఫీల్డ్ అసిస్టెంట్ సీహెచ్.రాజశేఖర్ పాల్గొన్నారు.

మంత్రి కారుమూరికి మద్దతుగా ప్రచారం



సుంకర నాగేశ్వరరావు

అత్తిలి: త్వరలో జరిగే ఎన్నికలలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపుకు ఎంపీటీసీ సభ్యులంతా శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు చెప్పారు. బుధవారం ఆయన అత్తిలిలో మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే అభ్యర్థుల గెలుపుకు దోహదపడతాయన్నారు. గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఎంపీటీసీ సభ్యులు స్థానిక నాయకులతో కలిసి పాల్గొనాలన్నారు. మంచిలి ఎంపీటీసీ సభ్యురాలు దారం శిరీషా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఒప్పంద మేరకు తనకు రెండున్నరేళ్ల వైస్ ఎంపీపీ పదవి కేటాయించారని, ఒప్పందం మేరకు గడువు ముగియడంతో వైస్‌ఎంపీపీ పదవికి రాజీనామా చేసానన్నారు. తణుకు ఎమ్మెల్యే అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలను గెలిపించడానికి ప్రచారం చేస్తున్నామని ఆమె వెల్లడించారు.

ఘనంగా దుర్గమ్మ జాతర మహోత్సవాలు



కొండేపాడులో కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారు

పెంటపాడు: మండలంలోని బి.కొండేపాడు గ్రామ దేవత కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం రాత్రి అమ్మవారి కల్యాణం కమనీయంగా సాగింది. ఆలయ ఈవో శోభనాద్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త తల్లాప్రగడ శ్రీనివాస్ ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 11న అమ్మవారి జాతర, రథోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.

మురుగుకు మోక్షం






శరవేగంగా సాగుతున్న ఎస్టీపీ పనులు

- తీరనున్న మురికి నీటి శుద్ధి కష్టాలు
- రూ.32 కోట్లతో స్యూయజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు
- శరవేగంగా నిర్మాణ పనులు





పనుల ప్రారంభానికి సూచిక శిలాఫలకం

తాడేపల్లిగూడెం: పట్టణం ఇటు ముదునూరుపాడు నుంచి అటు జువ్వలపాలెం, పడాల నుంచి కడకట్ల వరకు సుమారు 20.71 చదరపు కిలో మీటర్లు వ్యాపించి ఉంది. నిర్మాణాలు పెరగడంతో సరిహద్దులు దాటి మున్సిపాల్టీ విస్తరిస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 1,03,577 మంది జనాభా ఉన్నా, 2021 జనాభా లెక్కలు జరగని కారణంగా ప్రస్తుత జనాభా సుమారు లక్షా 12వేల మంది వరకు పట్టణంలో జనాభా ఉన్నారు. 1981 నుంచి 1991 వరకు పట్టణంలో జనాభా పెరుగుదల రేటు 46.17 శాతం ఉంది. 1991 నుంచి 2001 జనాభా పెమరుగుదల మందగించింది. 15.96 శాతం మాత్రమే పెరిగి జనాభా 14,223 మంది పెరిగారు. తర్వాత కాలంలో పట్టణంలో జనాభా పెరుగుదల క్రమంగా క్షీణించింది. ఈ లెక్క ప్రకారం పట్టణంలో ఉన్న జనాభా, ఆవాసాల నుంచి వస్తున్న మురుగునీటిని బయటకు మళ్లించి భగీరథ ప్రయత్నంగా మారింది. అవుట్‌లెట్ల ఏర్పాటుకు ప్రతిబంధకాలు ఎదురయ్యాయి. కొట్టు సత్యనారాయణ తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన సమయంలో స్యూయజ్ ట్రీట్‌మెంటు ప్లాంటు నిర్మాణం కోసం యాగర్లపల్లిలోని కోమటిచెరువును ప్రతిపాదించారు. మురుగునీటిని శుద్ధి చేసి వచ్చిన నీటిని వ్యవసాయ అవసరాలకు వినియోగించేలా, ఈ ప్రక్రియ ద్వారా వచ్చిన మట్టిని వ్యవసాయ క్షేత్రాలకు ఎరువుగా వినియోగించేలా విస్తృత ప్రణాళిక చేశారు. ఆచరణలో అవరోధాలు కారణంగా ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు.

కొట్టు హయాంలో తిరిగి పట్టాలపైకి

ఉప ముఖ్యమంత్రి, దేవదాయశాఖామంత్రి కొట్టు సత్యనారాయణ రెండోసారి ఎమ్మెల్యే అయ్యాక ఎస్టీపీ తిరిగి ఊపిరి పోసుకుంది. ఈ ప్లాంటు నిర్మాణానికి ఆదిలోనే అవరోధం కలిగించాలని కొన్ని శక్తులు కుట్రలు చేసినా, వాటిని అధిగమించి పనులు ప్రారంభమై శరవేగంగా సాగుతున్నాయి.

యానాదుల కాలనీ వద్ద వేగంగా

పట్టణంలో వాడిన నీరు డ్రెయిన్ల ద్వారా స్యూయజ్ ట్రీట్ మెంటు ప్లాంటుకు చేరే విధంగా పట్టణంలోని కడకట్ల శివారు యానాదుల కాలనీ సమీపంలో సుమారు రూ.32 కోట్ల 14 లక్షల వ్యయంతో 2022 జూన్ 30 వ తేదీన పనులకు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, అప్పటి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్‌లు శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి వేగంగా సాగుతూ తుదిదశకు చేరుకుంటున్నాయి.

రూ.32కోట్లతో అభివృద్ధి పనులు

అమృత్ రెండోదశలో భాగంగా ఎస్టీపీ పనులను 32 కోట్ల 14 లక్షల రూపాయలతో పనులను ప్రారంభించారు.

పనుల వివరాలివే..

- స్యూయర్ నెట్‌వర్కు జోన్ వన్‌లో-80.81 లక్షలు, స్యూయర్ నెట్‌వర్కు జోన్ 2లో-182.74, స్యూయర్ నెట్‌వర్కు జోన్ 3లో -170.3, సంజీవ్‌నగర్‌లో లిఫ్టుస్టేషన్-48.75, హౌసింగ్ బోర్డు వద్ద లిఫ్టుస్టేషన్ -53.53, కడకట్లలో పంపింగ్ స్టేషన్ -70.3
- నాన్ క్లాగ్ సబ్‌మెర్సిబుల్ స్యూయజ్ పంపుసెట్లు, లిఫ్టుస్టేషన్‌లో-82.13 లిఫ్టు స్టేషన్ ఒకటి, రెండులో 63కెవీఏట్రాన్స్‌ఫార్మర్లు కోసం -32.6, పంపింగ్ మెయిన్ కోసం -483.34, స్యూయజ్ ట్రీట్‌మెంటు ప్లాంటు -830, జోన్ ఒకటి,రెండు, మూడులలో యుజీడీ రోడ్డు పునరుద్ధరణ -260.67
- జోన్ ఒకటి,రెండు, మూడులలో స్యూయర్ నెట్‌వర్కు కోసం-58.31

ఆపరేషన్, నిర్వహణ కోసం -389.17, జీఎస్టీ. సీనరేజీ -471.35 మొత్తం 31 కోట్ల 14 లక్షల రూపాయలతో ఈ పనులు సాగుతున్నాయి. ఎట్టకేలకు మురుగుకు మోక్షం లభించనుంది.

మోడ్రన్ పండ్ల వర్తక భవనాన్ని నిర్మిస్తా..

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి



తణుకులో మంత్రి కారుమూరిని సత్కరిస్తున్న పండ్ల వర్తక సంఘాల నాయకులు

తణుకు అర్బన్: తణుకు పండ్ల వర్తకుల సౌకర్యార్థం సంఘానికి మోడల్ పండ్ల వర్తక భవనాన్ని నిర్మింపజేస్తానని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకులో శ్రీగణేశ్వర హోల్‌సేల్, శ్రీశ్రీనివాస రిటైల్ పండ్ల వర్తక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి మంత్రి కారుమూరి హాజరై మాట్లాడారు. నేను కూడా చిరు వ్యాపారస్తుడిగానే జీవితం మొదలుపెట్టానని, వ్యాపారాల్లో ఎటువంటి కష్టనష్టాలు ఉంటాయో తెలుసునన్నారు. తణుకులో పండ్ల వర్తకులు, చిరు వ్యాపారులకు తానెప్పుడూ అండగానే నిలబడ్డానని ఆ విషయం మీకు కూడా తెలుసునని స్పష్టం చేశారు. తోపుడు బండ్లపై చిరు వ్యాపారాల నిర్వహణతో ట్రాఫిక్ ఇబ్బందులపై ఎన్నో ఫిర్యాదులు వచ్చినప్పటికీ మీకోసం ఆలోచించి మిమ్మల్ని ఎప్పుడూ ఇబ్బందిపెట్టని విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. మీ విషయంలో గత పాలకులు ఏరకంగా ఉన్నారో నేను ఏరకంగా ఉన్నానో కూడా మననం చేసుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో మీ ఆమోదం మేరకు మంచి భవనాన్ని ఏర్పాటు చేసి తక్కువ అద్దెలకే మీకు అప్పగిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వర్తక సంఘాల నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాకు ఎప్పుడూ ఇబ్బందులు రాలేదని గతంలో చాలా ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రెండు పండ్ల వర్తక సంఘాల ఆధ్వర్యంలో మంత్రి కారుమూరిని గజమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీగణేశ్వర హోల్‌సేల్ పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడు రామాయణం సుబ్బారావు, ఉపాధ్యక్షుడు కోటిపల్లి శ్రీనివాస్, కార్యదర్శి నార్ని గణపతి, శ్రీశ్రీనివాస పండ్ల వర్తక సంఘం అధ్యక్షుడు బస్వా సుధాకర్, ఉపాధ్యక్షుడు కాకర్ల నాగు, కార్యదర్శి వగ్రే రమేష్, సంఘ పెద్దలు నార్ని నారాయణరావు, వగ్రే ధనరాజు, కాకర్ల వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి అండగా నిలవాలి



ఐదో వార్డులో ప్రచారం చేస్తున్న కొట్టు తనయుడు రాజేష్, కుమార్తె కాంచన

తాడేపల్లిగూడెం అర్బన్: నిరుపేదల అభ్యున్నతి, వారి సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన సంక్షేమ సారథి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కొట్టు తనయుడు రాజేష్, కుమార్తె కాంచన వెల్లడించారు. బుధవారం స్థానిక 5వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు శాంతిభద్రతలతో, ప్రశాంతమైన జీవనం సాగించాలంటే ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణను వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని కొట్టు తనయుడు రాజేష్, కుమార్తె కాంచన ప్రజలను కోరారు. ప్రతి ఇంటికి సంక్షేమం అభివృద్ధి కోరుకునే వారందరూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిని, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో కొట్టు సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల రోజు పోలింగ్ వద్ద రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ శానం రామకృష్ణ, బోశం రమణ, దింటకుర్తి లీలావతి, చామన సూర్యచంద్రరావు, కోడే శ్రీనువాసు, అడ్డాల నర్సింహరావు, జొన్నల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా..ఆశీర్వదించండి

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



పీఎంపీ, ఆర్‌ఎంపీ వైద్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తణుకు టౌన్: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదలకు ప్రాథమిక వైద్యం అందజేసే పీఎంపీ, ఆర్‌ఎంపీ వైద్యులకు వైఎస్సార్ సీపీ ఎప్పుడూ అండగా నిలుస్తోందని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. బుధవారం తణుకు పైడిపర్రులోని మండల పీఎంపీ, ఆర్‌ఎంపీ అసోసియేషన్ భవన్ వద్ద జరిగిన ఆత్మీయ సమావేశంలో మంత్రి కారుమూరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా పీఎంపీ, ఆర్‌ఎంపీ వైద్యులను గుర్తించి వారికి మరిన్ని సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. పీఎంపీ, ఆర్‌ఎంపీ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, పీఎంపీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ, అధ్యక్షుడు సరెళ్ల వీరతాత, కార్యదర్శి సిద్దెల రమేష్, కోశాధికారి గాలింకి శ్రీనివాస్, ఇతర పీఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే అన్ని వర్గాలకు మేలు



రేలంగిలో వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మేమంతా సిద్ధం అంటున్న మంత్రి కారుమూరి

ఇరగవరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. బుధవారం ఇరగవరం మండలం కాకిలేరు గ్రామంలో టీడీపీ, జనసేన నుంచి 60 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూని నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందజేస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ మరోసారి జగన్‌మోహన్ రెడ్డిని సీఎం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మూడు కండువాలతో వస్తారు మిమ్మల్ని మాయ చేడానికి వారిని నమ్మవద్దని తెలిపారు. కులం, మతం, పార్టీ బేదాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు జవ్వాది రామోజీ, సర్పంచ్ ఉన్నమట్ల నాగమణి, బాబులు, ఎంపీటీసీ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నసమారాధనలు



రావిపాడులో పూజలందుకొంటున్న ధనలక్ష్మి అమ్మవారు

పెంటపాడు: ఉగాది పర్వదినం పురస్కరించుకొని పలు గ్రామల్లో అమ్మవారి ఆలయాల వద్ద బుధవారం అన్నసమారాధనలు ఘనంగా నిర్వహించారు. రావిపాడు ధనలక్ష్మి అమ్మవారి వార్షిక ఉత్సవాలు పురస్కరించుకొని బుధవారం జరిగిన అన్నసమారాధనలో సుమారు 3 వేల మంది భక్తులు అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. బి.కొండేపాడు గ్రామంలో కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా బుధవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. గ్రామంతో పాటు, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన సుమారు 5 వేలమంది భక్తులు అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. దేవరశెట్టి రాంబాబు, పాలా గణపతి, ఎంపీటీసీ సభ్యులు దేవరశెట్టి సత్యనారాయణ, వీరవల్లి గోపాలం, బండారు అప్పన్న, తదితరులు పాల్గొన్నారు. పెంటపాడు గ్రామంలోని పుంతలో ములసమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా రెండో రోజు ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రావిపాడు ముళ్లమ్మ ఆలయం, ఉగాది వసంత నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని కె. పెంటపాడు బైరాగిమఠంలోని గోపాలస్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. విప్పర్రు గ్రామ దేవతలైన మహాంకాళమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవారి ఉత్సవాలు పురస్కరించుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

30లోగా ఇంటి పనులు చెల్లించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణ పురపాలక సంఘం పరిధిలో 2024-25వ ఆర్థిక సంవత్సరపు ఇంటి పన్నులు ఈనెల 30వ తేదీలోగా చెల్లించిన వారికి సంవత్సరపు ఇంటి పన్నులో 5 శాతం తగ్గింపు ఇవ్వడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ తెలిపారు. ఇంటి పన్నులు, కుళాయి పన్నులు వెంటనే చెల్లించాలని, మునిసిపల్ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షేమానికి పట్టం కట్టండి



అత్తిలిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తణుకులో ఫ్యాన్ గుర్తుపై ఓటేయాల్సిందిగా కోరుతున్న వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం

అత్తిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తమ కుటుంబాలకు ఆర్థిక లబ్ధి చేకూరిందని ప్రజల ఆనందంగా చెబుతున్నారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. బుధవారం అత్తిలి మండలం పాలి గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా పైబోయిన మాట్లాడుతూ గ్రామంలో ఏగడపకు వెళ్లినా ప్రభుత్వ సంక్షేమ లబ్ధి అందిందని, మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డే రావాలని కోరుకుంటున్నారని అన్నారు. వలంటీర్‌లు పింఛన్ ఇవ్వరాదంటూ కోర్టులో కేసు వేయడంతో వృద్ధులు, వికలాంగులు పింఛన్ తీసుకోవడానికి పడరాని పాట్లు పడ్డారన్నారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలగల అమ్మిరెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, కేతా రఘురాం, బాలాజీరెడ్డి, భాస్కరరావు, హనుమంతరెడ్డి, వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, అప్పిరెడ్డి, సత్తి రాజశేఖరరెడ్డి,రంభ సూరిబాబు, ఆకుల పండుస్వామి, సొసైటీ అధ్యక్షుడు కునాధరాజు శ్రీహరిరాజు,సతీష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే అన్ని వర్గాలకూ మేలు

తణుకు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేసిన పారదర్శక సంక్షేమ పాలనను ప్రజలు దీవించాలని కోరుతూ తణుకులో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం తణుకు సజ్జాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ మాట్లాడుతూ పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమాన్ని సృష్టించారని అన్నారు. అంతేకాకుండా మహిళా పక్షపాతిగా ప్రతి సంక్షేమ లబ్ధిని మహిళల బ్యాంకు ఖాతాలకే జమ చేశారని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో తణుకు ఎమ్మెల్యే అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరరావును, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను గెలిపించేందుకు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. కె.ఝాన్సీ లారెన్స్, బెజ్జవరపు హేమశ్రీ, ఉండవల్లి జానకి, ఎం.లలిత, టి.శకుంతల, శ్రీలత, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, కాపు సంఘం అధ్యక్షుడు వంటెద్దు ఈశ్వరప్రసాద్, గుడిమెట్ల సూర్యనారాయణరెడ్డి, యడ్లపల్లి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాబు మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

తణుకు టౌన్: ఎన్నికలు వచ్చినప్పుడే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడికి ప్రజలు గుర్తొస్తారని కాపు ఐక్యవేదిక, సోషల్ జస్టిస్ ఫోరం ఐక్యవేదిక నాయకులు తెలిపారు. బుధవారం ప్రజాగళం పేరుతో తణుకులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జన సేన అధినేత పవన్ కళ్యాణ్‌లు పాల్గొన్న సభలో కాపు ఐక్యవేదిక రూపొందించిన సూపర్ సిక్స్ ప్రశ్నల కాపీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు కళ్లలో ఆనందం కోసమే పవన్ కల్యాణ్, ఇతర కాపు నాయకులు వ్యవహరిస్తున్నారు తప్ప కాపుల న్యాయమైన డిమాండ్‌లను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. అప్పట్లో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని, ఆచరణ సాధ్యం కానీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లో 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామనేది ఏమాత్రం సమంజసం కాదన్నారు. త్వరలో కాపులకు రిజర్వేషన్‌లకు సంబంధించి కార్యాచరణ ప్రకటించి ఎన్నికల ప్రచారం చేస్తే బాగుంటుందని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాపు ఐక్యవేదిక, సోషల్ జస్టిస్ ఫోరం రాష్ట్ర చైర్మన్ యర్రాకులు తులసీరామ్, రాష్ట్ర కో చైర్మన్ కోటిపల్లి అయ్యప్ప, రాష్ట్ర కన్వీనర్ పంచాది రంగారావు, రాష్ట్ర కోకన్వీనర్ పెద్దిరెడ్డి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

పెనుగొండ: ఎన్నికల విధులు కీలకమైనవని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆచంట నియోజకవర్గ ఎన్నికల అధికారి, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టరు వి.స్వామి నాయుడు అన్నారు. బుధవారం ఆచంటలో ఎన్నికలకు సంబంధించి ఈవీఎం, బ్యాలెట్ యూనిట్స్ పనితీరు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల వద్ద నిర్వహించే విధులు, బాధ్యతలు , ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ నిచ్చారు. వీవీ ప్యాడ్స్ పనితనం, ఎన్నికల బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్‌లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. టెండర్ బ్యాలెట్లు, చాలెంజింగ్ ఓట్లు, టెస్ట్ ఓట్లు, ఐదుగురు పోలింగ్ అధికారుల విధులు, ఈవీఎం రీప్లెస్మెంట్ విధానం, పలు ఫారాల పూర్తి చేసే విధానాలపై శిక్షణ ఇచ్చారు. పరీక్ష అనంతరం పరీక్ష నిర్వహించడంతో పాటు, ఫీడ్ బ్యాక్ ఫారాలు స్వీకరించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఎన్నికల డ్యూటీ ఆర్డర్ కాపీ, ఫారం 12, ఆధార్ కార్డు జిరాక్స్, ఓటరు గుర్తింపు కార్డు జిరాక్స్‌లుపై వివరించారు. పెనుగొండ మండలం సంబంధించి 60 మంది, పెనుమంట్ర మండలానికి సంబంధించి 65 మందికి, ఆచంట మండలం నుంచి 57 మందికి, పోడూరు మండలానికి గానూ 50 మందికి మొత్తంగా 232 శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

ఆరోగ్య సురక్ష శిబిరాల ప్రాధాన్యతను తెలియజేయాలి

పాలకొల్లు అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ప్రాధాన్యతను వైద్య సిబ్బంది ప్రజలకు తెలియజేసి ఈ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా ఉపవైద్యాధికారి డా.భాను నాయక్ కోరారు. పాలకొల్లు మండలం భగ్గేశ్వరం గ్రామ సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన ఆరోగ్య సురక్షా వైద్య శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరంలో గర్భిణులకు సేవలందించి వారికి నెలవారీ పరీక్షలతో పాటు మందులు అందించాలని సూచించారు. బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులను పరీక్షించి వారికి మందులతో పాటు పౌష్టికాహార కిట్లు అందజేయాలన్నారు. శిబిరంలో డా.గంగాభవాని, డా.కల్యాణ్ చక్రవర్తి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు.